Registered No. HSE/49 [Price: Rs. 0-75 Paise.

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART-IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 10 ] HYDERABAD, FRIDAY, DECEMBER 19, 2014.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th December, 2014.

## L. A. BILL NO. 10 OF 2014.

## A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-Fifth Year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Andhra Pradesh Value Added Tax (Second Amendment ) Act, 2014. Short title and Commencement.

(2) It shall be deemed to have come in to force on the 20th September, 2014.

Amendment to Schedule - VI, Act 5 of 2005..

2. In the Andhra Pradesh Value Added Tax Act, 2005 (herein after referred to as the Principal Act), in Schedule -VI, in the table, against item No. 4 "Äviation Turbine Fuel", in column No. 4, Rate of Tax for the figure and percentage "16%", the figure and percentage "1%" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Value Added Tax Act, 2005 (Act 5 of 2005) was brought into force with effect from 01-04-2005 for levy and collection of tax on sale of goods. Under the said act, goods which are taxable at the point of first sale in the State are listed in Schedule-VI appended to the Act.

Aviation Turbine Fuel (ATF) was taxable @ 16% under item No. 4 of Schedule-VI of the Andhra Pradesh Value Added Tax Act at the point of first sale in the State. Government, recognizing the need to develop Aviation Sector for faster economic growth of the Successor State of Andhra Pradesh after reorganiztion, initiated several steps. Reducing the rate of tax on Aviation Turbine Fuel to 1% would result in increased air traffic in the State which in turn would give a fillip to the aviation sector. Though such reduction would result in an apparent loss of revenue of about Rs. 25.00 Cr. per annum. Government, considering the other economic benefits the increased air traffic would bring to the State, issued a notification vide G.O.Ms.No. 319, Revenue (CT-II) Department, dated 18-09-2014 reducing the rate of tax on Aviation Turbine Fuel to 1% by amending item No. 4 of Schedule-VI of the Andhra Pradesh value Added Tax Act, 2005 by exercising the powers vested under Section 79(1) of the Andhra Pradesh Value Added Tax Act.

Sub-Section (2) of Section 79 of the APVAT Act, 2005 contemplates introduction of Bill where notification is issued under Sub-Section (1) of Section 79 during the next session of the Legislative Assembly following the date of the said notification to give effect to the alteration of the schedule specific in the notification.

Now, this Bill seeks to give effect to above alteration of the said schedule.

**YANAMALA RAMAKRISHNUDU,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Legislative Affairs.*

## FINANCIAL MEMORANDUM

This Bill seeks to amend item No. 4 of Schedule-VI of the APVAT Act, 2005. It is a proposal to reduction of rate of tax on Aviation Turbine Fuel from 16% to 1%. On account of such reduction, the estimated loss of revenue would be Rs. 25.00 crores per annum.

**YANAMALA RAMAKRISHNUDU,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Legislative Affairs.*

# MEMORANDUM UNDER RULE 95 OF THE PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014, after it is passed by the State Legislature, may be submitted to Governor for his assent under Article 200 of the Constitution of India.

**YANAMALA RAMAKRISHNUDU,**
*Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs.*

**K. SATYANARAYANA RAO,**
*Secretary to State Legislature (I/c).*

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014, డిశంబరు 19వ తేదిన ప్రవేశపెట్టబడినది.

## ఆంధ్రప్రదేశ్‌విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

## 2014లోని 10వ శాసనసభ బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది. :-

సంగ్రహనామము మరియు ప్రారంభము

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) చట్టము, 2014 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 2014, సెప్టెంబరు, 20వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

6వ అనుసూచికి సవరణ 2005లోని 5వ చట్టము

2. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 6వ అనుసూచి యొక్క పట్టికలోగల అంశము -4లో వున్న "వైమానిక టర్బైన్ ఇంధనము" నకు గల 4వ గడిలో "16%" అను పదబంధమునకు బదులుగా "1%" అను పదబంధమును ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

సరుకుల అమ్మకముపై పన్ను విధించి, వసూలు చేయుటకు ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 (2005లోని 5వ చట్టము) ను 1-4-2005 నుండి అమలులోకి తేవడం జరిగింది. సదరు చట్టం క్రింద రాష్ట్రములోని మొదటి అమ్మకపు పాయింటు వద్ద పన్ను విధించబడు సరుకులను, చట్టమునకు అనుసూచి-6కి జతపరచబడిన జాబితాలో పేర్కొనడం జరిగింది.

వైమానిక టర్బైన్ ఇంధనము (ఎటిఎఫ్), ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 6వ అనుసూచిలోని, అంశము-4 క్రింద 16 శాతం చొప్పున రాష్ట్రంలోని మొదటి అమ్మకపు పాయింటు వద్ద పన్ను విధించబడుతున్నది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ తరువాత ఉత్తరదాయి రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ త్వరితగతిన ఆర్థిక అభివృద్ధి చెందుటకు, విమానయాన రంగం అభివృద్ధి చెందుట అవసరమని గుర్తించి అందు నిమిత్తం, ప్రభుత్వం అనేక చర్యలు ప్రారంభించింది. సదరు వైమానిక టర్బైన్ ఇంధనంపై పన్ను రేటును 16 శాతం నుండి 1 శాతానికి తగ్గించినందున, రాష్ట్రంలో విమానయాన ప్రయాణాలు పెరిగి విమానయాన రంగం అభివృద్ధికి ప్రేరణ కలిగిస్తూంది. అట్టి తగ్గింపువలన స్థూలంగా సంవత్సరానికి 25.00 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికిని, రాష్ట్రంలో విమానయాన ప్రయాణాలు బాగా పెరిగి ఇతర ఆర్థిక ప్రయోజనాలు చేకూరగలవని ప్రభుత్వము భావించింది. అందుచేత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 79(1) పరిచ్ఛేదము క్రింద అధికారాలను పురస్కరించుకొని, సదరు చట్టపు, 6వ అనుసూచిలోని అంశము -4ను సవరించడం ద్వారా వైమానిక టర్బైన్ ఇంధనంపై వున్న పన్నును 16 శాతం నుండి 1 శాతానికి తగ్గించేందుకు గాను 18-9-2014 తేదీగల రెవిన్యూ (సి.టి.-II) శాఖ, జి.ఓ.ఎంఎస్. నెం. 319 ద్వారా అధిసూచనను జారీ చేసింది.

ఒక వేళ 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీచేసియున్నచో, అధిసూచనలో నిర్దిష్టపరచిన అనుసూచిలో మార్పు అమలుచేయుటకై సదరు అధిసూచన జారీచేసిన తరువాత జరుగు శాసన మండలి సమావేశములో బిల్లును ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని 79వ పరిచ్ఛేదపు ఉప -పరిచ్ఛేదము (2) నిర్దేశిస్తుంది.

ఇపుడు, ఈ బిల్లు సదరు అనుసూచిలో ని పై మార్పును అమలుచేయుటకు ఉద్దేశించబడినది.

**యనమల రామకృష్ణుడు,**

ఆర్థిక మరియు ప్రణాళిక,

వాణిజ్య పన్నుల, శాసన వ్యవహారాల

శాఖ మంత్రి

## ఆర్థిక వివరణ

ఈ బిల్లు, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 6వ అనుసూచిలోని అంశము - 4ను సవరించుటకు ఉద్దేశించబడినది. వైమానిక టర్బైన్ ఇంధనంపైగల పన్ను రేటును 16 శాతం నుండి 1 శాతానికి తగ్గించడానికై ప్రతిపాదించబడినది. ఆ విధంగా తగ్గించడం వలన రెవిన్యూ నష్టం సంవత్సరానికి రూ. 25.00 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేయబడినది.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక మరియు ప్రణాళిక,
వాణిజ్య పన్నుల, శాసన వ్యవహారాల
శాఖ మంత్రి

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు, 2014ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక మరియు ప్రణాళిక,
వాణిజ్య పన్నుల, శాసన వ్యవహారాల
శాఖ మంత్రి

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD.